తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | పేజీలు : 08
22 జూలై 2025
Follow :

# చందానగర్ సర్కిల్ పరిధిలో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు



## సిబ్బంది లేరంటూనే సింపుల్‌గా కానిచ్చేస్తున్నారు

### అడ్డగోలు సంపాదనకు కొత్త భాష్యం చెప్తున్న అధికారులు!?

*'కాగల కార్యం... గంధర్వులే పూర్తి చేశారు, అన్నది నాటి నానుడి అయితే 'సిబ్బంది లేరంటూనే అక్రమ నిర్మాణాలకు అభయమొసగడం చందానగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు చెల్లుతుంది' అన్నది కొత్త సాంప్రదాయంగా వినిపిస్తుంది. కాదు కాదు ఇంకా చెప్పాలంటే కనిపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు! వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చున్నా విస్తర్లోకి అన్నీ వస్తాయనేది జగమెరిగిన సత్యమే... ఈ మూల సూత్రాన్ని వంటబట్టించుకున్న చందానగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు దొడ్డిదారిలో అడ్డగోలు సంపాదనకై కొత్త కొత్త బాష్యాలను వెతుకుతూ జిహెచ్ఎంసి విధివిధానాలను అపహాస్యం చేస్తున్నారు!!*



**అడిగితే సిబ్బంది లేరం టూనే... ఆనక అక్రమ నిర్మాణాలకు జెండా...**

చందానగర్ సర్కిల్ పరిధి మియాపూర్, చందానగర్, మదీనగూడ, గంగారం, వైశాలి నగర్, మాదాపూర్, గోకుల్ ప్లాట్స్, ప్రాంతాలలో ప్రజల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. చూస్తుండగానే పునాదులతో సహా కదలి ఐదారు అంతస్తుల భవనాలు సైతం ప్రాణం పోసుకుంటు న్నాయి. కొంత మంది దళారులు, బిల్డర్లు, భూ కబ్జాదారులు చందానగర్ సర్కిల్ పరిధిలో ఎలా పడితే అలా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను చేపడుతూ సమాజంలో తమకు ఎదురేలేదన్నట్టుగా తెగింపు ధోరణితో పబ్లిక్ న్యూసెన్స్ ను క్రియేట్ చేస్తుంటే చూస్తూ సహించలేని, బాధ్యతను విస్మరించలేని కొందరు సామాజికవేత్తలు చందానగర్ సర్కిల్ కార్యాలయానికి వెళ్లి జరుగుతున్న దారుణాలను వివరిస్తే... చందానగర్ సర్కిల్ పరిధిలో పర్యవేక్షణ సిబ్బంది(చైన్ మెన్‌లు) లేరంటూ, తాము



# కౌకూర్‌లో ఘనంగా బోనాలు

### పోతరాజుల విన్యాసాలతో బోనాల జాతర జోష్



# యమలోకానికి దారిలా..

### బురదమయంగా ఆలూరు రహదారి

- పట్టించుకోని అధికారులు
- పీడీఎస్ యు డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్



**చేవెళ్ల, జూలై 21 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో బీజాపూర్ హైవే నుంచి తంగేడ్పల్లి వరకు సుమారు 12 కిలోమీటర్లు విస్తరించిన ప్రధాన రహదారి దయనీయ స్థితిలో ఉంది. ఈ రోడ్డు ఆలూరు, వెంకన్నగూడ, దుద్దాగు, తలారం, తంగెడ్పల్లి, మడికట్టు, హుస్సేన్‌పూర్, కొత్తపల్లి, చందిప్ప, ఎనికేపల్లి, శంకర్పల్లి గ్రామాలను కలుపుతుంది. ఈ మార్గంలో ప్రతిరోజూ అనేక వాహనాలు, కూరగాయల లారీలు ప్రయాణిస్తుంటాయి. సోమవారం చేవెళ్ల పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఈ

# ఎన్కేపల్లి రైతుల భూమి స్వాధీనం

- రైతుల ఆందోళన, రిలే నిరాహార దీక్ష
- బిజెపి నాయకుల మద్దతు
- ముఖ్యమంత్రిపై విమర్శలు, పరిహారం డిమాండ్



**మొయినాబాద్ (జనం సాక్షి) :** మున్సిపల్‌లోని ఎన్కేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 180లో భూములను స్వాధీనం చేసుకోవద్దని రైతులు గత 15 రోజులుగా ధర్నా చేస్తున్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు. వారితో పాటు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి అతపురం శ్రీనివాస్ గౌడ్, ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ ఎల్గాని వెంకటేష్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోర నర్సింహా రెడ్డి, బిజెపి మున్సిపల్, మండల్ అధ్యక్షులు మాధాపురం శ్రీకాంత్, దారెడ్డి చేంద్రశేఖర్ రెడ్డి, చేవెళ్ల అధ్యక్షులు అనంత్ రెడ్డి, మహిళా మోర్చా సభ్యులు చిట్టి, లక్ష్మి పత్తి యాదవ్, జ్ఞానేశ్వర్, ప్రశాంత్ గౌడ్, అశోక్, ప్రభాకర్, జగపతి, శ్రవణ్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, రైతుల భూములను గుంజుకోవద్దని, వారి జీవనోపాధిని నాశనం చేయవద్దని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పేదలకు భూములు, పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చినా, 15 నెలల్లో ఆయన నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. రైతులు తరాలుగా కష్టపడి ఈ భూములను సాగుకు సిద్ధం చేశారని, రెవెన్యూ చట్టం ప్రకారం 12 సంవత్సరాలు సాగు చేసిన రైతుకు ఆ భూమిపై హక్కులు వస్తాయని, 80 ఏళ్లుగా ఈ భూములను సాగుచేస్తున్నారని పేర్కొన్నారు. భూముల విలువ పెరిగిన తర్వాతే వీటిపై కన్ను పడిందని, సిటీలో గోశాల భూమి ఎకరం 100 కోట్లు,

## నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన కలం వీరుడు దాశరథి

**జయరాజ్‌కు 'మాభూమి - దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం' ప్రదానం**



2

# నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన కలం వీరుడు దాశరథి

- జయరాజ్‌కు 'మాభూమి - దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం' ప్రదానం



**హయత్ నగర్, జులై 21 (జనం సాక్షి) :** వనస్థలిపురం లోని శ్రీ వాసవి శ్రీ నిలయం లో ఆదివారం రాత్రి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుక లను మా భూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యం లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజా కవి జయరాజ్ కు మా భూమి-దాశరథి ప్రజా సాహిత్య ప్రజా పురస్కారం ప్రదానం చేశామని మా భూమి సమన్వయ కర్త గొర్రెపాటి నరసింహ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడబూషి శ్రీధర్, రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు, సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, దాశరథి కృష్ణమాచార్యులు కుమారుడు లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి కె. మురళీమోహన్ లు హాజరైనారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆనాటి నిజాం నిరంకుశ పాలన పై తన కవితలు, పాటల ద్వారా ప్రజలను చైతన్యులను చేసిన "కలం వీరుడు దాశరథి" వారి సాహిత్య సేవలను వక్తలు కొనియాడారు. దాశరథి పురస్కార గ్రహీత జయరాజ్ మాట్లాడుతూ ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బానల మెంతో... అన్నార్తులు అనాథులుండని ఆ నవయుగ మదెంత దూరం, కరువంటూ కాటక మంటూ కనిపించని కాలాలెపుడో, పసిపాపల నిదుర కనులలో మురిసిన భవితవ్యం ఎంతో, గాయపడిన కవి గుండెలల రాయబడని కావ్యాలెన్నో... అని ప్రశ్నించిన మహాకవి దాశరథి కి నివాళిగా నేను "శిలా నీవే శిల్పం నీవే..." అనే పాటను వ్రాశాను అని వారు అన్నారు. ప్రశ్ననే సమాజ ఉన్నతికి దోహదం చేస్తుందని హేతువాద దృక్పథం తో ప్రతి ఒక్కరూ మానవాళి అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఎంత చల్లనిదమ్మ ఈ నేలతల్లి.. ఎంత చక్కని దమ్మ నను‌గన్న తల్లీ అనీ, ఈ పుడమి ఎంతా గొప్పదో, ఈ పుట్టుకెంతా భాగ్యమో! అని పాడి వారు సభికులను ఆలోచింపచేశారు. ఈ కార్యక్రమం లో మా భూమి కార్యవర్గ సభ్యులు యానాల నాగిరెడ్డి, జూపూడి ఉదయ్ శంకర్, ఇంజమూరి రఘునందన్, అలివేలు మంగ, కొసరాజు శరణ్య, కేశవరావు, ఎన్ఎస్ఆర్ మూర్తి, శంకర్, సౌజన్య, కవిత, సరస్వతీ, చంద్రకళ, ముస్కు పవన్ రెడ్డి, జ్యోతిర్మయి, తేజస్విని, రాధ, యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధినాయకత్వం మెప్పు పొందేందుకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అనుచిత వ్యాఖ్యలు

### బొంగునూరి కిషోర్ రెడ్డి



**నిజాంపేట్ జూలై 21( జనం సాక్షి) :** ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మైనంపల్లి హన్మంత్ రావు ల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, కేవలం అధినాయకత్వం మెప్పు కోసమే స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తమందరం ఖండిస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ప్రతినిధులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు ల పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డి.పి. పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్దేశ లక్ష్యంగా పనిచేస్తున్నందుకు, కాంగ్రెస్ అభివృద్ధి లో భాగంగా ఓవైపు ప్రజలు అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ కాంగ్రెస్ పాలనలో భాగస్వామ్యం అవుతూ ప్రజలు హర్షం చేస్తుండగా, బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల పాలనలో అనేక స్కాం లలో కేసులు ఎదుర్కొంటు దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్ పార్టీ ఉందని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో ఉద్యమ కారులను మరిచి వారి కుటుంబ సభ్యులకు పదవులు ఇప్పించుకున్న ఘనత శంబిపూర్ రాజుది కాదా అని, హ్యాట్రిక్ ఎమ్మెల్యే నని చెప్పుకునే వివేకానంద మీరు సార్వత్రిక ఎన్నికల సమయంలో విచక్షణ కోల్పోయి మా నాయకుడు శ్రీశైలం గౌడ్ పై దాడిచేసిన ఘటనను ప్రజలందరూ చూశారని, ఎమ్మెల్యే వివేకానంద కు తెలియదా అని హితవు పలికారు. ఫోన్ ట్యాపింగ్ తో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవస్థను భ్రష్టుపట్టించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే చెందిందని సొంత పార్టీ నాయకులపై సైతం ఫోన్ టాపింగ్ లకు పాల్పడిన విషయం ప్రజాప్రతినిధులకు తెలియదా తెలిపారు. పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ లో ఏం అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని, చేసి చర్చకు రావాలని డిమాండ్ చేశారు,మీకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావుని విమర్శిం చడం మీ స్థాయికి తగదన్నారు,ఏ పార్టీ లో ఉన్న ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు . రాష్ట్ర ప్రజల ప్రగతి అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే చేయూతనిచ్చి సహకారం అందించాలని అభివృద్ధి విరోధకులుగా అడ్డుకారాదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాధుయాదవ్, కుమార్ యాదవ్,అక్బర్ కుమార్ వివిధ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

బోడుప్పల్-జనంసాక్షి :విజ్ఞాన విహార యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నందున భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో సోమవారం ఆమె మాట్లాడుతూ అరుణాచల పుణ్యక్షేత్ర దర్శ నానికి ఈ నెల 25న సాయంత్రం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. జూలై 25 శుక్రవారం సాయంత్రం చెంగిచెర్ల నుండి ఉప్పల్ బస్టాండ్, ఉప్పల్ చౌరస్తా, నాగోల్ చౌరస్తా, ఎల్బీనగర్, అరాంఘర్ మీదుగా కానిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి దర్శనం, అనంతరం అరుణాచల శివ దర్శనం ఉంటుం దని ఆమె తెలిపారు. ఈ నెల 27 ఆదివారం సాయంత్రం అరుణా చలం నుండి బయలుదేరి సోమవారం ఉదయం తిరిగి చేరుకుంటు ందని ఆమే పేర్కొన్నారు. ఈ ప్రయాణానికి గాను పెద్దలకు రూ.3900, పిల్లలకు రూ.3300 రవాణా చార్జీ ఉంటుందని ఆమె తెలిపారు. ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ప్రత్యేక దర్శనసౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఆన్లైన్ ద్వారా గాని, చెంగిచెర్ల డిపోలో గాని టికెట్లను బుక్ చేసుకోవచ్చని ఆమె చెప్పారు. 35 మంది గ్రూపుగా ఉన్నట్లయితే మీ ఇంటి వద్దకే బస్ సౌకర్యము కల్పిస్తామని ఆమె తెలిపారు. సంస్థ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని దైవదర్శనం చేసుకుని తరించాలని ఆమె కోరారు. వివరాలకు డ్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ టీజీఎస్ఆర్టీసీ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా గాని, డిపో మేనేజర్ ఫోన్ 78930 88433, అసిస్టెంట్ మేనేజర్ 9063413318 నెంబర్లను సంప్రదించి బుక్ చేసుకోవాలని ఆమె కోరారు.

## అమ్మవారి ఉత్సవ ఊరేగింపు, రహదారి అభివృద్ధిపై చర్చ

**తాండూరు :** సోమవారం కాళికాదేవి అమ్మవారి ఉత్సవ ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల గుండా కొనసాగింది. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జాతర ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై నిరంతరం ఉండాలని ఆకాంక్షించారు. ఊరేగింపులో అమ్మవారి విగ్రహం, ప్రత్యేక ప్రతిమ ఆకట్టుకోగా, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల డప్పు ప్రదర్శనలు కనువిందు చేశాయి. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా చూశారు. ఇదే సందర్భంలో, టీఎస్ పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) విస్తరణపై హైదర్ షాకోట్లోని ఎస్ఎంపీ మోడల్ స్కూల్‌లో జరిగిన సాధన సమితి సమావేశంలో ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రహదారి అభివృద్ధి వికారాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలకు కీలకమని, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఈ ప్రాజెక్టు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. రహదారి విస్తరణ పనుల ప్రగతి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సమావేశంలో సాధన సమితి కన్వీనర్ కే.గోపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, డాక్టర్ జగన్ మోహన్, వెంకట్ రఘురాం, భీమ్ రెడ్డి, వంశీ, నర్సింలు, జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జయకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, శ్రీశైలం, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కేపల్లి రైతుల భూమి స్వాధీనం

50 ఎకరాలు 5000 కోట్లు అమ్ముకోవాలనే ఆలోచన ఉందని, పేదలపై ప్రేమ లేదని ఆరోపించారు. మహబూబ్‌నగర్ రైతుల గోస తెలుసని, రైతుల ఉసురు తీసుకునేవారు బాగుపడరని హెచ్చరించారు. భూములు తీసుకోవాలనుకుంటే రైతులతో మాట్లాడి, ఒప్పించి, పరిహారం ఇచ్చి తీసుకోవాలని, ఎన్కేపల్లి రైతులకు బిజెపి పూర్తి మద్దతు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ, ఈ భూములను గుంజుకోవద్దని, గోవులకు వేరే చోట భూమి ఇవ్వాలని, పేదల భూములను రోడ్డున పడేయవద్దని, తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

## యమలోకానికి దారిలా..

రహదారి పరిస్థితిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు తమ సొంత ఆస్తులపై దృష్టి పెట్టినా, ప్రజలకు ఉపయోగపడే ఈ రహదారి మరమ్మత్తుపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. గత 15 ఏళ్లుగా ఈ రోడ్డు గురించి పత్రికల్లో అనేకసార్లు వార్తలు వచ్చినా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోలేదని, చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ఉనికే సందేహంగా ఉందని అన్నారు. గుంతలు, బురదతో నిండిన ఈ రహదారి యమలోకానికి దారిలా మారిందని, వాహనాలు బురదలో జారి ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని, ప్రాణనష్టం జరిగితేనే పట్టించుకుంటారా అని ప్రశ్నించారు. ఈ రోడ్డును వెంటనే బాగుచేసి, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని, లేకపోతే రాబోయే పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బొజ్జి శ్రీకాంత్‌తో పాటు మాదిరెడ్డిపల్లి కుమార్, చెనిగల మహేందర్, అశోక్, పవన్ తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

## చందానగర్ సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయలేమంటూ తల బిరుసు సమాధానాలు ఇస్తున్న అధికారులు ఆత్మవంచనతో విద్యుక్త ధర్మాన్ని పూర్తిగా విస్మరించి అక్రమార్జనకే తమ ఓటు అంటూ విలువలకు తిలోదకాలు వదిలి భవిష్య సమాజానికి పూడ్చుకోలేని కీడును వనగూరుస్తున్నారని పలువురు సామాజిక వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్మును జీతం గా మెక్కుతూ బాధ్యతారాహిత్యంగా బరితెగింపు ధోరణితో చందానగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిర్లక్ష్యపు సమాధానాలను చెబుతూ అధికారులంటే నియంతలుగా ఊహించుకుంటూ తాము చెప్పిందే వేదం, చేసిందే శాసనం అన్నట్టుగా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారని సర్కిల్ పరిధిలోని ఆయా కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు. ఓవైపు ప్రాథమిక స్థాయిలో, క్షేత్రస్థాయిలో పరిశీలన, పర్యవేక్షణ చేపట్టాల్సిన చేపట్టాల్సిన అధికారులు క్రింది స్థాయి సిబ్బంది అందుబాటులో లేరని కొత్త రాగం అందుకొని సన్నాయి నొక్కులు నొక్కుతూనే మరోవైపు తాము అంటకాగే దళారులు, బిల్డర్లు, కబ్జారాయుళ్లకు సంపూర్ణ మద్దతు, అభయహస్తం అందించడం ఎంతవరకు సమంజసం అని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. క్రింది స్థాయి సిబ్బంది నిజంగా లేనప్పుడు భవన నిర్మాణాలు ఎందుకు కొనసాగుతున్నాయని, ఎవరు వాటిని పర్యవేక్షిస్తున్నారని, అధికారుల కనుసన్నలలో ఈ ప్రక్రియ ఎందుకు కొనసాగడం లేదని చందానగర్ సర్కిల్ ప్రజలు ఆక్షేపిస్తున్నా, ఆక్రోషిస్తున్నా అధికారుల వైపు నుండి కనీస స్పందన లేకపోవడం వారి నిర్లక్ష్యపు ధోరణికి పరాకాష్టగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఓవైపు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి పట్టణ ప్రణాళిక విభాగం ప్రధాన అధికారి నియంతృత్వ పోకడను ఆదర్శంగా తీసుకున్నారో ఏమో... ఈ మధ్యకాలంలో చందానగర్ సర్కిల్ అధికారులు సైతం అదే పద్యం వంట పట్టించుకుని ప్రశ్నించే వారి గొంతును నొక్కుతూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విచ్చలవిడితనాన్ని ఓ ఆభరణంగా సమాజానికి కొత్తగా పరిచయం చేయడానికి ఉవ్విళ్ళూరుతుండడం పాలనాపరంగా పతనమవుతున్న విలువలకు నిలువెత్తు నిదర్శనమని విద్యావంతులు, మేధావులు, ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి.

## అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు

### శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాల...నాయకుల సందడి



**మొయినాబాద్ జూన్ 20 జనం సాక్షి :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బోనాల సంబరాలు అంబరాన్ని అంటా యి. సోమవారం హిమాయత్ నగర్, అమ్డాపూర్, నక్కలపల్లి, తోల్కట్ట, కాశిం బౌలి, నదీమ్నగర్, ముర్తు జాగూడ ఆయా గ్రామాల్లో బోనాల ఉత్సవాలను మహిళలు, చిన్నలు పెద్దలు కలిసి ఆనం దో త్సవాల మధ్య జరుపుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేశారు. దీంతో గ్రామాల్లో బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి

## కౌకూర్‌లో ఘనంగా బోనాలు

**అల్వాల్,(జనంసాక్షి):** బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని కౌకూర్‌లో నిర్వహించిన బోనాల శోభాయాత్రలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. అమ్మవారిని ఫలహార బండిలో మేళతాళాల మధ్య ఊరేగించారు. పోతురాజుల విన్యాసాలు, బ్యాండ్ వాయిద్యాలు, పటాకుల శబ్దాలు, గుర్రపు బగ్గీ ఊరేగింపు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో మాచబొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "బోనాల సందడి కౌకూర్ వీధులన్నీ భక్తిమయం చేసింది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతో షాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. జె.కె కాలనీ జనరల్ సెక్రటరీ ప్రదీప్ రెడ్డి, నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినవారిలో వినోద్ రెడ్డి, మధుసూదన్ యాదవ్, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే శ్రీశైలం యాదవ్, సర్వేశ్ యాదవ్, దిండ్ల స్వామి, వి.వి. రావు, దేవేందర్, ఇతరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముసాపేట బోనాల ఉత్సవాలు

- ముసాపేట డివిజన్ అధ్యక్షులు కలికోట శంకర్ అధ్యర్యంలో ఫలారం బండి ఊరేగింపు
- ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, స్థానిక సీనియర్ నాయకుడు సాయి గౌడ్.





**కూకట్ పల్లి, జూలై 21(జనంసాక్షి):** బోనాల ఉత్సవాల శోభను మరింతగా పెంచుతూ మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహంకాళి బోనాలు,ఫలారం (ఫలహారం) ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం ముసాపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్తా, స్థానిక సీనియర్ నాయకుడు సాయి గౌడ్ తో కలిసి ప్రత్యేక అతిథిగా హాజరై అమ్మవారికి బోనం సమర్పించి ఫలహారం బండి పాల్గొన్నారు. భక్తుల పెద్ద రద్దీతో మూసాపేట్ వీధులు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి.ముసపేటలో తన స్వగృహం నుంచి ప్రభాతంనుంచి ఆలయ ప్రాంగణంలోనే వేడుకలు ప్రారంభమయ్యాయి. పండ్లతో, పూలతో అలంకరించిన ఫలహార బండి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపు కలికోట శంకర్ ఇంట్టి వద్ద ప్రారంభమై ముసాపేట వీధుల గుండా సాగి దేవాలయం వద్ద ముగిసింది. మార్గమధ్యంలో మహిళలు సంప్రదాయ బోనాల తొట్టెలతో, పిల్లలు రంగురంగుల దండలతో పాల్గొని జోష్‌ను పెంచారు.డప్పు, తశా, డీజే డోలు శబ్దాలతో వాతావరణం మారుమ్రోగింది. కార్యక్రమం సందర్భంగా కలికోట శంకర్ స్థానిక సమాజం ఐక్యతను ఉద్దేశిస్తూ "మన ఊరు అందరూ కలిసి పూజిస్తేనే పండుగ సంపూర్ణం" అని పేర్కొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కల్వ సుజాత గుప్తా భక్తులతో కలిసి అమ్మవారికి ఫలహారం సమర్పించి, ఆర్యవైశ్య సమాజం సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సాయి గౌడ్ స్థానిక యువత స్వచ్ఛంద సేవకుల కృషిని ప్రశంసించారు. సామాజిక సేవ భాగంగా పేద కుటుంబాలకు పండ్ల ప్యాకెట్లు, చిన్నారులకు పాలు-పండ్ల పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, పర్యావరణ హితమైన సంచులు వాడాలని అవగాహన కల్పించారు. భారీ రద్దీ దృష్ట్యా పోలీసులు ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపులు ఏర్పాటుచేయడంతో కార్యక్రమం ఎటువంటి అవాంతరమూ లేకుండా ముగిసింది. కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ఉప్పల్ బోనాల ఉత్సవాల్లో ఎస్సై, కానిస్టేబుల్ పై దాడి



**ఉప్పల్ జూలై 21 (జనంసాక్షి):** ఉప్పల్ పిఎస్ పరిధిలోని రామంతపూర్‌లో బోనాల ఉత్సవాల్లో భాగంగా డ్యూటీలో ఉన్న ఎస్సై, కానిస్టేబుల్ పై దాడి జరిగింది. రామంతాపూర్ వెంకటరెడ్డి నగర్‌లో ఆదివారం రాత్రి బోనాల పండుగ సందర్భంగా తొట్టెల ఊరేగింపుతీశారు. బందోబస్తులో ఉన్న ఎస్సై మధుమధన్, కానిస్టేబుల్ పై కొందరు వ్యక్తులు దాడి చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## ఆగి ఉన్న లారీనిఢీ కొట్టి యువకుడు మృతి



**రాజేంద్రనగర్,జూలై21(జనంసాక్షి):** అతి వేగంతో ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన ప్రకారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే 218 పిల్లర్ వద్ద సోమవారం తెల్లవారుజామున పాత బస్తీ మురాద్ నగర్ కు చెందిన తరుణ్ (23)గా యాక్టివా ద్విచక్ర వాహనంపై మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేసుకుంటూ ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే రక్తస్రావమై మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన తీరుపై పరిశీలించి, స్థానికుల సమాచారం ప్రకారం రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చల్లంగా చూడు తల్లి



**మర్పల్లి జూలై 21 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆషాడం బోనాలు అంగరంగ వైభవంగా జరిపారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ఆదివారం బోనాల పండుగలను నిర్వహించుకున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. పోతురాజుల విన్యాసాలు చిన్నారులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోతురాజులతో చిన్నపిల్లలు సెల్ఫీలు దిగటానికిక్యూ కట్టారు. విన్యాసాలకు పిల్లలు చూసి ఎంతో ఆనందించారు.

## బాబుల్ రెడ్డినగర్‌లో సమస్యలు పరిష్కరించండి

- డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్



**రాజేంద్రనగర్,జూలై21(జనంసాక్షి):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను సీజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. సోమవారం కొన్ని నిమిషాలకే కురిసిన వర్షానికి ఇక్కడి నుంచి ఇళ్లలోకి నీరు వచ్చి చేరిందని, కాలనీలలో గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు ప్రజా ప్రతినిధులు తూతూ మంత్రంగా పర్యటించడమే, కానీ సమస్యలు పరిష్కరించడానికి పోవడంతో ఇక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని ఆయన దుయ్యబట్టారు. అతిపెద్ద డివిజన్ అయినా మైలార్దేవ్ పల్లిలో బాబుల్ రెడ్డి నగర్ లో అధిక జన సాంద్రతతో పాటు ఇక్కడ పరిశ్రమలు ఉండడంతో అధికారులు సరే అయినా మౌలిక వసతులు కుల కల్పించకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఇక్కడ వందల సంఖ్యలో మ్యానోల్స్ పై మూతలు లేకుండా ఉండడంతో పిల్లలు పెద్దలు వృద్ధులకు ప్రమాదకరంగా మారాయని, ప్రతిసారి చినుకు పాటి వర్షానికే ఇళ్లలోకి మురుగు నీటితోపాటు పాములు, బొద్దింకలు క్రిమి కీటకాలు ఇళ్లలోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు అంటు వ్యాధుల బారిన పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పంది ంచి బాబుల్ రెడ్డి నగర్‌లో నీరు ఇళ్లలోకి చేరకుండా చర్యలు తీసుకొని అభి వృద్ధి పనులు జరిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హనుమంతు, ఉప్పల్ శ్రీనివాస్ తిమ్మప్ప,రాజు, పాష, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు



**కేశంపేట, జూలై 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు బోనాల వేడుకను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో వేప కొమ్మలు, పసుపు, కుంకుమలతో బోనాన్ని అలంకరించుకొని బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా గ్రామ దేవతల ఆలయాలకు తరలి వెళ్లారు. ఆలయాలలో బోనం నైవేద్యాన్ని సమర్పించుకొని దేవతలకు మొక్కులు చెల్లిం చుకున్నారు. మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ బోనాల వేడుకలో పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల వేడుక ప్రతీతి అని అన్నారు. గ్రామదేవతల కరుణ ప్రజలందరిపై ఉండి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. అమ్మవార్ల కరుణ కటాక్షంతో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగలో వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఓయూలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం



**ఓయూ జులై 21(జనంసాక్షి):**ఓయూలో ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. ఓడిశాలోని భువనేశ్వర్ ఇంజినీరింగ్ విద్యార్థిని (19)పై ఆ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్ ప్రదాన్ అత్యాచారం చేసి ఈరోజు పోలీసులకు పట్టుబడ్డాడని ఏబీవీపీ నేతలు తెలిపారు. దానికి నిరసనగా ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాంబాబు, జీవన్, పృథ్వి, ధ్రుహాన్ పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ బోనాలు



**రాజేంద్రనగర్,జూలై21(జనంసాక్షి):** నార్సింగ్ గ్రామంలోని కోకాపేటలో పోచమ్మ దేవాలయం వద్ద పోత లింగమయ్యతో గౌబోనం నిర్వహించారు. అనంతరం సాయంత్రం కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులు అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి భాజపా అధ్యక్షుడు మెండె నాగేష్, మాజీ అద్యక్షుడు చిక్కిరి బిక్షపతి యాదవ్, పి.ఆంజనేయులు, చిక్కిరి రవి యాదవ్, మల్లేష్ యాదవ్, ఆర్కే, మల్లేష్, జంగారెడ్డి వడ్ల పవన్, కుమ్మరి చిన్నయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బోనాలో ఉత్సవాలలో ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్ జూలై 21 (జనంసాక్షి):** హబ్సీగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, రాం రెడ్డి నగర్‌లో బోనాల పండుగ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలి

**నస్పూర్(జనంసాక్షి):** సింగరేణి సంస్థలో పనిచేసి రిటైర్ అయ్యి సిపిఆర్ఎంఎస్ - ఎన్.ఈ (నాన్ ఎగ్జిక్యూటివ్) మెడికల్ కార్డు కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు వారి భార్యలు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి పర్సనల్ డిజీఎం ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రెన్యువల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికేట్ సమర్పించడం జరుగుతుంది, కానీ శ్రీరాంపూర్ ఏరియాలో దాదాపు 621 మంది మాజీ ఉద్యోగులు,మాజీ ఉద్యోగుల భార్యలు గత నవంబర్ నెల నుండి ఇప్పటి వరకు వారి మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదు. కార్డు రెన్యువల్ చేసుకోక పోవడం వల్ల అత్యవసర పరిస్థితులలో వారి మెడికల్ కార్డు రెన్యువల్ కాని కారణంగా వైద్య సౌకర్యం సకాలంలో అందక ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని,ఇప్పటి వరకు మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని వైద్య సేవలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిందిగా కోరడమైనది.

## జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని బందు విజయవంతం



**చింతలమానపల్లి జూలై 21 (జనంసాక్షి):** సోమవారం రోజున జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు డోకే రామన్న. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జీవో నంబర్ 49 ను రద్దు చేయాలని ఆదివాసులు ఒక ప్రకటనలో తెలపడంతో .మా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మా కార్యకర్తలకు ఆదివాసులు తలపెడుతున్న బందుకు మీరు కూడా పెద్ద ఎత్తున బందుకు సహకరించాలని తెలపడంతో మేము మా కార్య కర్తలు జీవో నంబర్ 49ను రద్దు చేయాలని మద్దతు తెలపడం జరిగింది. జిల్లా కేంద్రంలో ప్రవేశపెట్టిన టైగర్ జోన్ ను ఇంతటితో రద్దు చేయకపోతే రానున్న రోజులలో ఈలాంటి బందులను మరింత ఉధృతం చేసి నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించి ఈ జీవోను రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కత్తెర్ల భీమేష్ సీడం పెంటయ్య పాల్గొన్నారు

## బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జులై 21 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుదర్శన్ రెడ్డి నగర్‌లో విరూపాక్ష, పోచమ్మ అమ్మవారి దేవాలయంలో సోమవారం నిర్వహించిన బోనాల పండుగ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యుల కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, బల్బిన్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి బాబుగౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## తొట్టెల ఊరేగింపులో మోగిన ఒగ్గుడోలు



**బొంరాస్ పేట,జూలై 21(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం నాందార్ పూర్ గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారుల బృందా నికి తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ గొప్ప అవకాశం కల్పించడంతో సోమవారం హైదరాబాద్లోని శాలిబండ అక్కన్న,మాదన్న మహంకాళి దేవాలయ ంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో అద్భుత ప్రదర్శన నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన భాష సంస్కృతిక సంచాల కులు మామిడి హరికృష్ణకు ఒగ్గుడోలు కళాకారులు ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

- **కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్**



**వరంగల్ ప్రతినిధి, జులై 21 (జనంసాక్షి):** రాబోవు ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తూ గత పదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించాలని ఎన్నారై ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ అన్నారు.సోమవారం రాత్రి మండలంలోని వెంకటాపురంలో టిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం కందిపెల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ ంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీర్వాదంతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట ప్రాంతానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘిక సంక్షేమ పాఠశాలలు ప్రభుత్వ హాస్పిటల్ లో పడకల పెంపు జిల్లా ఆసుపత్రిగా ఏర్పాటు చేయడం మెడికల్ కాలేజ్ తీసుకురావడం హాస్పిటల్ లో పరీక్షలు చేయించు కోలేని వారి కొరకు ఉచిత డయాగ్నస్టిక్ సెంటర్ తీసుకురావడం మాజీ ఎమ్మెల్యే పెద్ది ఘనత అన్నారు మండల కేంద్రాలకు లింకు రోడ్లు వేయడం ప్రతి గ్రామంలో ఇంటర్నల్ రోడ్లు 100 శాతం నిర్మించడం రైతులకు యూరియా ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇచ్చేలా అవసరానికి పెట్టుబడి అందేలా రైతు బందు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందించడం చిన్న వానపడినా కొంత పంట నష్టం జరిగిన రాష్ట్రస్థాయిలో ఆ సమస్యను లేవనెత్తి రైతులకు నష్టపరిహారాన్ని అందించే వరకు నిద్రపోకుండా నర్సంపేటలోనే అందుబాటులో ఉంటూ ఎవరికి ఆపద వచ్చినా .సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి చెక్కులు పార్టీలకు అతీతంగా అందించి దళిత సమాజిక వర్గాలను కూడా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తూ అనేక సంక్షేమ పథకాల ద్వారా నర్సంపేట ప్రాంతాన్ని ఓకే టర్మ్ ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో కరోనా వచ్చినా గాని నేను ఉన్న అంటూ రాష్ట్రంలోనే మొట్టమొదటి హెూమ్ ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటుచేసి కరోనా సమయంలో కూడా నర్సంపేట ప్రాంతవాసులకు సేవలందించారు వెంకటా పురం గ్రామం లోలి 100శాతం రోడ్ల నిర్మాణం కొరకు నిధులను కేటాయించగా రోడ్ల నిర్మాణం చేపట్టడం కొరకు కాంట్రాక్టర్లకు అలాట్ మెంట్ చేసిన వెంకటాపురం నుండి తిమ్మాంపేట్ రోడ్డు. బిసి కాలనీ నుండి లక్కమారపల్లె రోడ్డు వెంకటాపురం నుండి మహ్మదాపురం రోడ్డు నిధులు ఉన్న కానీ ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధిని విస్మరించి గత 20 నెలలుగా పనులను పెండింగ్ పెట్టుకుంటూ కాంట్రాక్టు పనులు జరగకుండా మన గ్రామానికి 20 నెలల కాలవ్యవధిలో తట్టెడు మట్టి కూడా వేయకుండా మాయమాటలు చెప్పి ఆరు గ్యారంటీలు అని హామీలు ఇచ్చి అమలుపరచక పోవడం పనులు చేయకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేసుకోవడం గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణం కొరకు కొబ్బరికాయలు కొట్టి సంవత్సర కాలం నుండి పనులు చేయక మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇంతవరకు అమలు చేయలేదన్నారు.వృద్ధులకు 4000 ఇస్తా అని ఇవ్వకుండా రైతు బందు కూడా పలు దపాలు ఇవ్వకుండా రుణమాఫీ చేయకుండా మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామంలో అభ్యర్థి గెలుపు కొరకు అందరు కంకణ బద్దులమై ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం పిఏసిఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు నాంపల్లి సుధాకర్ వ్యవసాయ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయ మోహన్ ,మండల నాయకులు ఊరటి రవి, తాళ్లప ల్లి వీరస్వామి,మాజీ సర్పంచ్ దారావత్ రాజు, మాజీ ఉపసర్పంచ్ ఉరటి జయపాల్ రెడ్డి, గుండె బోయిన రవి, కక్కర్ల సాంబయ్య, ఏడాకుల రమణ రెడ్డి, దుగ్గొండి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్కటి రాజు కుమార్ గ్రామ పార్టీ సభ్యులు ఉపాధ్యక్షులు ఊరటి రామచంద్రు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- **బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**



**గణపురం, జులై 21(జనంసాక్షి):** ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో రాజకీయ నాయకులకంటే భిన్నంగా అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ ఆశయాలు లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి సోమవారం మీడియాతో అన్నారు. ఈరోజు నీవు అధికారంలోకి రావడానికి అదే మీడియా కారణమని ఆయన అన్నారు. జర్నలిస్టు సోదరులు లేకుంటే నువ్వు చేసిన కార్యక్రమాలు ఏవి ప్రజల్లోకి వెళ్ళేది కాదని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఏ సమయంలోనైనా వెనూకవుంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వచ్చి అట్టి సమస్యలను పరిష్కార దిశగా ఈరోజు జర్నలిస్ట్ సోదరులు చేస్తున్నారని ఆయన అన్నారు. కావున తక్ష ణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు బహిరంగంగా జర్నలిస్టు సోదరులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**కుత్బుల్లాపూర్ జూలై 21 (జనంసాక్షి):** సంక్షేమ సంఘాల నాయకులు కాలనీల అభివృద్ధి లో తమ వంతు పాత్ర పోషించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం గాజుల రామార డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ టు లో నూతన ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో అభివృద్ధికి సంక్షేమ సంఘం నాయకులు కృషి చేయాలని సూచించారు. కాలనీ ప్రజలకు ప్రజాప్రతినిధులకు సంక్షేమ సంఘం నాయకులు వారధులుగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్నా చౌదరి, తారా సింగ్, శివ నాయక్, ప్రసాద్, జునైదు, నూతన కమిటీ సభ్యులు పి వీరారెడ్డి, ఆంజనేయులు, మాధవరావు, జీవన్ బాబు, వెంకట్ రెడ్డి, కుమారస్వామి, వినోద్ కుమార్, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, కళ్యాణకృష్ణ పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు కురువృద్ధుడు అచ్చుత్యానందన్‌కి ఘన నివాళులు



**హయత్ నగర్, జులై 21 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యం లో కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కు సాహెబ్ నగర్ శాఖ, హయత్ నగర్ సిపిఎం పార్టీ శాఖలు కొత్త గణేష్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో సిపి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రమోహన్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి లు సంతాపాన్ని తెలియజేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా 2006 నుండి 2011 వరకు బాధ్యత వహించారు, కేరళ రాష్ట్రాన్ని దేశం లోనే అగ్రగామి గా నిలపడం లో తన చివరి శ్వాస వరకు వారు పని చేశారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడడం లో ముఖ్యపాత్ర పోషించారని, వైద్య, విద్య, అన్ని రంగాల లోనూ కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపించడం లో వీరు విశేష కృషి చేశారు. దేశంలో సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం బతికినంత కాలం నిబద్ధత తో పనిచేసిన గొప్ప నాయకుడు, ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుకు తీరని లోటు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్శి కొత్త గణేష్ గౌడ్ సర్కిల్ కమిటీ సభ్యులు తిరుమల సంధ్య, ఏబూసి నరసింహ, సంతోష, వెంకటేష్, లక్ష్మీనారాయణ, కవిత, సుశీల, టి రాజు గౌడ్, పాల్గొన్నారు.